# చుట్టాలు

అవి మంచి కరువు రోజులు. ఆ కరువు రోజుల్లోనే శ్రీరామనవమి వచ్చిపడింది! అసలు ఈపండగంటే రాజమండ్రి పట్టణమంతా హడావిడిగా ఉంటుంది. ఊరంతా పందిళ్లు వేసి కళ్యాణం జరుపుతారు. సంగీత కచేరీలు, హరికథలు ఒకటేమిటి అనేకం వుంటాయి. పందిళ్లు జనంతో కిక్కిరిసిపోయి వుంటాయి. పండగ పేరు చెప్పి అనకాపల్లి నుంచి అయిదుగురు చుట్టాలు వూడిపడ్డారు మాయింటికి. అంతదూరమునుంచి వచ్చారుకదాఅని ఏదో మర్యాద చేదామంటే, అప్పుడు మా నాన్నగారిచేతిలో డబ్బు లేదు. ఇంట్లో బియ్యము లేవు ఆ వారానికి తెచ్చిన బియ్యము అర్ధశేరు మాత్రమున్నాయి రేపను యిచ్చే వాయిదా ఇంకా నాలుగురోజులు వుంది. మానాన్నకు ఏమీ తోచలేదు. మా అమ్మనుపిలిచి 'ఏమిటి చెయ్యడం' అని అడిగారు.

"పొరుగింటోవాళ్ళే సర్దుకు తింటూంటే, మనకేమిస్తారు? తెలిసుండి వాళ్ళని ఎలాగ అడగనండీ? అయినా వచ్చినచుట్టాలు మాతరఫు వాళ్ళేగా! నాకేం తెలుస్తుంది? ఆబరువుమాత్రం నామీద పడెయ్యకండి" అంది అమ్మ

[illegible]

సరిపోయింది యింక ఎలాగ? నాన్నగారు ఆలోచించారు. నాకు చుట్టాలమీద కోపంవచ్చింది రేపన్రోజులనైనా ఆలోచించకుండా పెద్ద బలగంవచ్చి కూచున్నారు.

ఇంతలో మానాన్నగారికి ఏదో ఉపాయం తట్టినట్టుంది. హుషారుగా పిలిచారు మాఅమ్మని.

"ఎందుకండీ పిలిచారు మళ్ళీ" అంటూ వచ్చింది అమ్మ.

"ఇంట్లో ఏమాత్రం బియ్యమున్నాయి?" అని అడిగారు

"అర్ధశేరు" అని నిక్కచ్చిగా చెప్పేసింది మాఅమ్మ.

"సరే నువ్వు యీ బియ్యం మాత్రమే వండు చాలు. పప్పు చారు కాచు" అన్నారు.

"అమ్మా, నాన్నకి నెత్తిమీద ఒక్క వెంట్రుకైనా లేదేం?"

"ఆయన గొప్ప తెలివైనవాడుకదూ. తెలివైనవాళ్లకి దబ్బున బట్టతల వస్తుంది,"

"అయితే, నీకు అంత పెద్ద జుట్టుందేం?"

"ఎందుకంటే - ఛీ, అవతలికిపో వెధవప్రశ్నలూ, నువ్వూను."

"అదేమిటండి సరిగ్గా అబ్బాయికీ మీకేనా చాలదు వీళ్లందరి మాట ఏమిటంటారు?" అంది.

మానాన్నగారు "అదేనే పిచ్చిదానా, ఇక్కడే వున్నాయి తెలివితేటలు వీళ్లకి తగిన శాస్తిచెయ్యాలి. బంధువులూ వద్దు ఎవరూ వద్దుగాని ముందు వీళ్లని సాగనంపితేనేగాని నాకు మనసు కుదటబడదు. అదంతా నీకెందుకు? వాటితో నేవుందు. నేను చెప్పినట్టుచేయి చెప్తాను వడ్డించడంలో ముందు నా దగ్గిరనుంచే మొదలుపెట్టి వడ్డించు సుమా? మర్చిపోకు" అన్నారు

ఒక అరగంటలో వంట అయిపోయింది భోజనానికి బంధువుల్ని లేవమన్నారు. అంతా స్నానాలు చేసివచ్చి పీటలమీద ఆసీనులయారు.

మానాన్నగారు ప్రారంభించారు లెక్చర్. "ఈవూరు, పట్టణమన్న


సకల దంత వ్యాధులకు
కోతిమార్కు నల్ల పండ్లపొడి
ప్రతిచోట దొరకును.
నోగి అండ్ కో
87 చైనాబజార్ రోడ్, మద్రాసు-1

మాకేగాని ఏమీ సదుపాయ ముండదండీ" అన్నారు.

"అలాగేనండీ, అవుశండీ," అంటూ వంతపాడ్డం మొదలు పెట్టారు చుట్టాలు. మాటల్లోనే, మా అమ్మ పళ్లెంతో అన్నం తీసి కొచ్చింది. భయంతో నాన్నగారి వంక చూసింది. చూసి నిర్ఘాంత పోయింది. నాన్నగారు తనకేం తెలి యనట్టు చుట్టాలతో కులాసాగా కబుర్లు చెప్తున్నారు మా అమ్మకి కంగారు పుట్టింది. అన్నం పళ్లెంతో దగ్గరికి వచ్చింది.

"వడ్డించు. ఇంక ఆలస్య మెందుకు" అన్నారు నాన్నగారు.

అమ్మకి చేతులు వణుకుతు న్నాయి. నాన్నకి ఒక గరిటఅన్నం వడ్డించింది. రెండవసారి వేయబో యింది.

"అరే? అదేమిటే. అలా వేస్తు న్నావు? మమ్మల్ని మనుష్యుల్లో జమ కట్టేవా, లేక పోతురాజు లను కున్నావా? మాది కడుపు అనుకు న్నావా కంబాళి మడుగు అనుకున్నావా. చాలు చాలు తియ్యి ఇంతకన్నా ఎక్కువ ఏ బకాసురుడు తింటాడని!"

ఈమాటలకి చుట్టాలంతా ఒక్క సారి అదిరిపడ్డారు. మా అమ్మకు యిదేమీ అర్థం కావడం లేదు. రెండవవానికి వడ్డించడము మొద లుపెట్టింది. వడ్డన మొదలుపెట్టగానే "చాలమ్మా చాలు, ఇంతకన్నా ఎక్కువ మేముమాత్రము ఏం తిన గలం" అంటూ ఒక్కొక్క గరిట తోనే సరిపెట్టేశారు, అయిదుగు రూను! ఇంకా వేసుకుంటే నాన్న గారు ఎగతాళి చేస్తారనో, లేక యీ పూరి పద్ధతి యింతేననుకొన్నారో, ఏమో. గప్‌చిప్‌మని, మంచినీళ్ళు అడగకుండా లేచిపోయారు.



"బంధువులూ వద్దు ఎవరూవద్దు గాని ముందు వీళ్లని సాగనంపితేనే గాని మనసు కుదుటపడదు"

సరే నేను తీసుకొచ్చి ఇచ్చిన కిళ్ళీలు నములుతూ, "వెళ్లొస్తా మండీ" అన్నారు.

"అబ్బే దూరము నుండి వచ్చారు. రెండురోజులు వుండండి" అన్నారు నాన్నగారు.

"అలాంటే కాదండీ, ఈ రాత్రి అంతా శ్రీరామనవమి పందిళ్లన్నీ చూచి, పాసింజర్‌లో వెళ్ళిపో తాము" అన్నారు చుట్టాలు.

"సరే మీ యిష్టం" అన్నారు, పెద్ద ఆపేక్షతో నాన్నగారు.

మా అమ్మ యిదంతా చూచి, "ఎంత ఆలోచన చేశారండీ. అన్నం ఇంకా మిగిలిపోయిందాడీ అబ్బా యికీ నాకూ కూడా సరిపోతుంధి", అంది.

నాన్నగారు చిలిపిగా చూస్తూ "ఏమనుకున్నావు మరి? మళ్ళీ వీళ్లు, రాజమండ్రి వస్తే వట్టు వచ్చి నా మనింటికి రారింక" అన్నారు. ★